# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం,

పత్రికా ప్రకటన                                        తేది. 6-9-2014

తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ సానియా మీర్జా యుఎస్ ఓపెన్ మిక్స్ డ్ డబుల్ టైటిల్ సాధించినందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ పేరును, హైదరాబాద్ పేరును సానియ నిలబెట్టారని ముఖ్యమంత్రి సానియా మీర్జాకు సందేశం పంపారు. మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన క్రీడాకారిణిగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నందుకు తెలంగాణ ప్రజలు గర్విస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. క్రీడాకారులకు తగిన వసతులు కల్పించి అవకాశాలు అందుకునేలా చేస్తే అద్భుత ఫలితాలు వస్తాయని, అదే తమ ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి అన్నారు. ఈలాంటి విజయాలు ప్రభుత్వానికి ప్రోత్సాహకరంగా వుంటాయని సిఎం చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం